## ఎల్ వోసీని అందజేత


ఎల్ వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి

తెలకపల్లి, అక్టోబర్ 2 : మండల కేంద్రానికి చెందిన బన్నె ఎల్లయ్యకు చెందిన మెరుగైన చికిత్స కోసం సోమవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి రూ.50వేల విలువ గల ఎల్‌వోసీని ఆయన కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి నుంచి ఎందరికో మేలు జరుగుతుందని తెలిపారు. పార్టీలకతీతంగా పారదర్శకంగా సీఎం సహాయనిధి అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నర్సింహ, రాములు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

ఊర్కొండ, అక్టోబర్ 2 : ఊర్కొండపేటకు చెందిన కిష్టమ్మ సోమవారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న జిల్లా కరాటే కబడ్డీ, అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం అంత్యక్రియల కోసం రూ.5 వేలు తన అనుచరులతో పంపించారు.

**వెల్దండలో..**

వెల్దండ, అక్టోబర్ 2 : మండలంలోని మర్రిగుంతతండా చిన్నితండాకు చెందిన కిషన్‌నాయక్ రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. దీంతో బాధితుడిని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సోమవారం పరామర్శించారు. అనంతరం రూ.5వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సురేశ్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, కొండల్ తదితరులు ఉన్నారు.

## గగ్గలపల్లిలో విద్యార్థుల శ్రమదానం

నాగర్‌కర్నూల్ టౌన్, అక్టోబర్ 2 : మండలంలోని గగ్గలపల్లిలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం రావేప్ విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. సెప్టెంబర్ 15నుంచి అక్టోబర్ 2వరకు స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో శ్రావణి, తన్మయ్, మాధురి, సృజన, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయానికి భూమి పూజ

తిమ్మాజిపేట, అక్టోబర్ 2 : మండల కేంద్రంలో పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. ఆలయ అభివృద్ధికి స్థానిక భక్తుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రత్యేక నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారు. దీంతో ఆలయాన్ని తిరిగి నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రదీప్‌లు పూజలను చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో స్వామిపాల్గొన్నారు.

## కోడిపందేలా స్థావరంపై దాడులు

◆ ఏడుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు


పోలీసుల అదుపులో ఉన్న పందెం రాయుళ్లు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : కోడిపందేలా స్థావరాలపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకున్న ఘటన మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకున్నది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు ఎండబెట్ల శివారులోని నిరంజన్ పొలంలో దాడులు చేయగా కోళ్ల పందెం ఆడుతున్న ఏడుగురిని అదుపులో తీసుకుని వీరి నుంచి ఏడు బైకులు, 3 పందెం కోళ్లు, 2 కత్తులు, 5 సెల్‌ఫోన్లు, రూ.9800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో తెలకపల్లి మండలంలోని పెద్దపల్లికి చెందిన ఎర్రమోని మద్దిలేటి, తాడూరు మండలం గుంతకోడూరుకు చెందిన ఎండీ ఖాజమియా, నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం చెందిన రాములు, సయ్యద్ అమీర్, బంగారయ్య, నాగర్‌కర్నూల్‌కు చెందిన రాములు, పెద్దముద్దునూర్‌కు చెందిన సంకి శేఖర్‌లు ఉన్నారు. ప్రతి ఆదివారం ఫోన్ల ద్వారా మాట్లాడుకొని బెట్టింగ్‌పెట్టి కోళ్ల పందెం ఆడుతుంటారని, వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉరేసుకొని మహిళా ఆత్మహత్య

చారకొండ, అక్టోబర్ 2 : మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ ఉరేసుకొని మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. ఎస్‌ఐ రవి కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పగడాల రేణుక(37) ఆర్థిక మానసికానికి గురై క్షణికావేశంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కల్వకుర్తి దవాఖానకు తరలించారు. రేణుక తల్లి గుడ్లనర్వ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

# గాంధీజీ కలలను సాకారం చేద్దాం


మహాతా గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

- **ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**
- **ఘనంగా బాపూజీ జయంతి**

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 2 : మనజాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్నా గ్రామ స్వరాజ్యాన్ని ప్రజాప్రతినిదులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేసి సాకారం చేద్దామని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథి హాజరై గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ సత్యం, అహింసా, సత్యాగ్రహం వంటి ఆయుధాలను వినియోగించి బ్రిటిష్ వారిని గడగడలాడించారని వారి సేవలను గుర్తు చేసుకున్నారు. వాసవీక్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో, గాంధీనగర్ కాలనీలో, వాసవీ భవన్, పాత మున్సిపాలిటీ కార్యాలయంలో గాంధీ విగ్రహాలకు మున్సిపల్ చైర్మన్‌తో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ దవాఖానలో వైద్యసిబ్బంది గాంధీజీ చిత్రపటానికి నివాళుర్పించారు. కల్వకుర్తి బోర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్‌వద్ద గాంధీ విగ్రహానికి నివాళులర్పించి ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని ఆయాగ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. పంచాయితీల వద్ద గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో జయంతి వేడుకలు గ్రామ పంచాయితీల వద్ద నిర్వహించి గ్రామసభలను నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు ఎంపీడీవో ఆంజనేయులు, అధికారులు రమేశ్, ఫెరోజ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

**చారకొండలో..**

చారకొండ, అక్టోబర్ 2 : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని వాసవీక్లబ్, జూపల్లిలో గాంధీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు కరుణాకర్, వనితాక్లబ్ అధ్యక్షురాలు పావని, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు అంజయ్య, జూపల్లిలో సంఘం అధ్యక్షుడు పరంజ్యోతి, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిరాజ్ పాల్గొన్నారు.

**ఊర్కొండలో..**

ఊర్కొండ, అక్టోబర్ 2 : మండలంలోని ఘనంగా గాంధీజీ జయంతిని నిర్వహించారు. మం డల కేంద్రంలో సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌తో పాటు ఆయా గ్రామాల్లో జయంతిని నిర్వహించారు. ఊర్కొండపేట పంచాయితీ వద్ద సర్పంచ్ అనితా ఆధ్వర్యంలో గాంధీజీ జయంతిని నిర్వహించి అయన చేసిన సేవవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ క్రిష్ణగౌడ్, మండల బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు గిరినాయర్, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

**వెల్దండలో..**

వెల్దండ, అక్టోబర్ 2 : మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు నివాళులర్పించారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, నిరంజన్, బాలరాజు, శేఖర్, దేవేందర్ పాల్గొన్నారు.


కల్వకుర్తి మున్సిపాలిటీలో కార్యాలయంలో..


ఊర్కొండలో గాంధీవిగ్రహం వద్ద నాయకులు


వెల్దండ జీపీ కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటానికి నివాళి


కల్వకుర్తి పాత మున్సిపాలిటీ కార్యాలయంలో..


కల్వకుర్తిలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం


చారకొండలో గాంధీజీ చిత్రపటానికి నివాళి..

# పల్లెప్రగతితో అభివృద్ధి పథంలో గ్రామాలు

- **సర్కారు అత్యధి నిధులు మంజూరు**
- **పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్**

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 2 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలు మౌళిక వసతులతో అభివృద్ధి పథంలో ఉన్నాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ప్రభుత్వవిప్ గువ్వల బాలరాజులు అన్నారు. సోమవారం మండలంలోని జిల్లెలలో సర్పంచ్ జంగయ్య ఆధ్వర్యంలో రూ.50లక్షలతో పూర్తైన సీసీ రోడ్లు, వైకుంఠ ధామం, పల్లెప్రకృతివనం, సెగ్రిగేషన్ షెడ్, అంగన్‌వాడీ భవన ప్రహారీలను ప్రారంభించి ఆయా వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. గ్రామానికి చేరుకున్న వారిని ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు బ్యాండ్‌మేళాలతో ఘనంగా స్వాగతించారు. పల్లెప్రకృతి వనాన్ని సందర్శించి నిర్వహణ చక్కగా ఉండడంపై సర్పంచ్‌ను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం పల్లెల్లో మౌళిక వసతులు కల్పించడంతో రూపు రేఖలు మారిపోయాయన్నారు. గతంలో నగరాల్లో, పట్టణాల్లో ఉండే పార్కులు ఇప్పుడు గ్రామగ్రామాన పల్లె ప్రకృతి వనాలతో గ్రామాలకు కొత్తశోభ చేకూరుతోందని పేర్కొన్నారు. జిల్లెల అభివృద్ధిలో ముందంజలో ఉండడంతో రెండు సార్లు ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకున్నదని, ఇందుకు కృషి చేసిన వారిని అభినందించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడక ముందు గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేవని ఎక్కడా చూసిన సమస్యలతో ఉండేదని ఇప్పుడా పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. సమస్యలు లేకుండా అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా పట్టణాలకు ధీటుగా గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని వివరించారు. అభ్యర్థులను ఖరారు చేయలేని కాంగ్రెస్ పార్టీ ఖతం కావడం ఖాయమన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు తమ ఓటు ద్వారా బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజల్లో అనునిత్యం ఉండే జోడెడ్లు కల్వకుర్తి, అచ్చంపేట ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజులను భారీ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామన్నారు. అనంతరం గ్రామ కురుమలు గొంగళి, రుమాలు వేసి గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, ఎంపీపీ సామ మనోహర, ఎంపీటీసీ శోభాశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ రాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.


విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను సన్మానిస్తున్న జిల్లెల గ్రామస్తులు